**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : ఆగష్టు 6, 2017.**

**ప్రచురణార్థం/ప్రసారార్థం :**

తమ నివాసాల ప్రక్కన అక్రమంగా రొయ్యల చెరువులు త్రవ్వడాన్ని వ్యతిరేకిస్తున్న దళితులపైనా, వారికి సంఘీభావంగా వున్న సిపిఐ(యం) నాయకులపైన అగ్రకుల పెత్తందార్లు దాడి చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నది.

గుడివాడ రూరల్ మండలం దొండపాడు గ్రామంలో దళితుల నివాస స్థలాల ప్రక్కన అక్రమంగా రొయ్యల చెరువులు త్రవ్వుతున్నారు. దానికి వ్యతిరేకంగా రెండు నెలకుపైగా ఆందోళనలు జరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, గూడురు ఆర్డీవో, తహసిల్దార్లను పలుమార్లు మహజర్లు సమర్పించారు. కానీ అక్రమంగా చెరువులు త్రవ్వడానికి ప్రయత్నిస్తున్నవారిపై ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. గ్రామంలోని అగ్రకుల పెత్తందార్లు అధికారపార్టీ అండదండలతో 5వ తేదీ మధ్యాహ్నం ప్రొక్లెయిన్లు పెట్టి త్రవ్వకం ప్రారంభించారు. నిరసన తెలియజేస్తున్న దళిత మహిళలమీద, సిపిఐ(యం) నాయకులమీద మారణాయుధాలతో దాడి చేసి తీవ్రంగా కొట్టారు. ఈ దాడిలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడు బి.వి.శ్రీనివాస్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. దొండపాడు గ్రామానికి చెందిన సబ్బే అనీల్ తల పగిలింది. అనీల్ తల్లి, మరో దళిత మహిళ ఎలిజిబెత్‌రాణి తీవ్రంగా గాయాలయ్యి స్పృహ కోల్పోయారు. పోలీసులు ఇంతవరకూ నిందితులను అరెస్టు చేయకపోవడం దారుణం. దోషులను అరెస్టు చేయాలని, అక్రమ రొయ్యల చెరువు త్వకాన్ని ప్రభుత్వం నిరోధించాలని డిమాండ్ చేస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి